క్లుప్తంగా

9న అమ్మవారిశాలలో పంచాంగ శ్రవణం

ప్రొద్దుటూరు కల్చరల్: స్థానిక శ్రీవాసవి కన్యకా పరమేశ్వరిదేవి (అమ్మవారి శాల) ఆలయంలో క్రోధినామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 9న మంగళవారం సాయంత్రం 5 గంటలకు పంచాంగ శ్రవణం నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్యసభ కార్యదర్శి నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీజ్యోతిర్వాస్తు, విద్వాన్ నిట్టల ఫణి భాస్కర్‌శర్మతో పంచాంగ శ్రవణం, వర్ధమాన గాయకులు పి.శివాని, సాయిశ్రీచరణ్, జేవీ సుధాన్షుతో భక్తి సంగీత విభావరి నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. భక్తులు కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

వేసవి దుక్కులతో భూసారం పెంపు


కార్యాక్రమంలో మాట్లాడుతున్న నాగరాజు

అట్లూరు: వేసవి దుక్కులతో భూమి సారవంతం అవుతుందని బద్వేలు డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం.నాగరాజు పేర్కొన్నారు. బద్వేలు వ్యవసాయ డివిజన్ కార్యాలయంలో శనివారం 2024 ఖరీఫ్ పంటల సాగులో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు, సకాలంలో చీడపీడల గుర్తింపు - నివారణ చర్యలపై బద్వేలు, గోపవరం, అట్లూరు, సిద్దవటం, మండల వ్యవసాయ అధికారులతో పాటు ఆయా మండలాల ఆర్బీకే సహాయకులకు ఖరీఫ్ ప్రణాళికపై శిక్షణ మరియు సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల్లో ఉన్న ఎరువుల నిల్వలను ఈ నెల 15 లోపల విక్రయించి డీబీటీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. అలాగే రైతులకు అవసరమయ్యే ఎరువులు, విత్తనాలు, పురుగు మందులను గురించి రైతులకు వివరించాలని సూచించారు.

లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు


ప్రత్యేక అలంకరణలో లక్ష్మీనరసింహస్వామి

గోపవరం: మండలంలోని వల్లెరవారిపల్లె గ్రామంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పాల్గుణమాసం నాల్గవ శనివారం సందర్భంగా స్వామి, అమ్మవారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. భక్తుల దర్శనార్థం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. స్థానికులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించారు. బద్వేలు మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆర్.వి.సాయికృష్ణ కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

జగనన్నను మళ్లీ గెలిపించండి


జిల్లెల్లలో ప్రచారం చేస్తున్న నాగార్జునరెడ్డి

పోరుమామిళ్ల: ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించాలని పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి కోరారు. శనివారం అక్కలరెడ్డిపల్లె పంచాయతీ జిల్లెల్ల, ఎస్టీ కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జునరెడ్డి మాట్లాడుతూ 2014లో టీడీపీ మ్యానిఫెస్టోలో 600పైగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్క హామీని కూడా అమలుచేయలేదని విమర్శించారు. ఈ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి మోసపూరిత హామీలతో ప్రజల వద్దకు వస్తున్నారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మార్కారెడ్డి, మేరెడ్డి రామమోహన్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబు, నాయకులు గంప వెంకటరమణ, రామయ్య, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, యల్లారెడ్డి, రమణయ్య, తేజ, మునిరెడ్డి పాల్గొన్నారు.

కేంద్ర సాయుధ బలగాల కవాతు

బ్రహ్మంగారిమఠం: జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం కేంద్ర సాయుధ బలగాలతో పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. మైదుకూరు రూరల్ సీఐ శ్రీనాథ్‌రెడ్డి, ఎస్‌ఐ విద్యాసాగర్ ఆధ్వర్యంలో లింగాలదిన్నెపల్లె, మల్లేపల్లె, చెంచయ్యగారిపల్లె, పలుగురాళ్లపల్లె, బ్రహ్మంగారిమఠంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ వైఎస్అవినాష్‌రెడ్డి

బద్వేలు అర్బన్: అర్హతే ప్రామాణికంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేసి మేలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ఎంపీ వైఎస్అవినాష్‌రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డులోని భావనారాయణనగర్‌లో వైఎస్సార్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ కె.సురేష్‌బాబు, ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, నియోజకవర్గ అదనపు సమన్వయకర్త ఎస్.విశ్వనాథరెడ్డితో కలిసి ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు వివరిస్తూ ఎంపీ అభ్యర్థి అయిన తనను, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. 2014 ఎన్నికల్లో టీడీపీ మేనిఫెస్టోలో దాదాపు 600కు పైగా హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక ఒక్క హామీని నెరవేర్చకుండా చంద్రబాబునాయుడు ప్రజలను మోసం చేశారని అవినాష్‌రెడ్డి గుర్తుచేశారు. ఇప్పుడు అధికారంలోకి రావాలని మోసపూరిత హామీలతో మరోసారి మోసం చేసేందుకు టీడీపీ నాయకులు ప్రజల ముందుకు వస్తున్నారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. జన్మభూమి కమిటీల అవినీతి పాలన కావాలో.. వలంటీర్ల ద్వారా నిస్వార్థంగా అందుతున్న అవినీతి రహిత పాలన కావాలో ప్రజలు ఆలోచించాలని ఎంపీ వైఎస్ అవినాష్ కోరారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించండి

వైఎస్సార్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ కె.సురేష్‌బాబు, ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఇంటికి మేలు జరిగిందని, కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో సైతం ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేసి ప్రభుత్వం ప్రజలకు అండగా నిలిచిందని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, చేసిన అభివృద్ధిని ప్రచార అస్త్రాలుగా చేసుకుని ప్రజల ముందుకు వెళ్లి వారికి వివరించాలని కోరారు. సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త ఎస్.విశ్వనాథరెడ్డి, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు నిమ్మకాయల సుధాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, కుడా చైర్మన్ గురుమోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ పుత్తాలక్ష్మీదేవి శ్రీరాములు, పీఆర్ఆర్‌డీ ప్రభుత్వ సలహాదారు పి.నాగార్జునరెడ్డి, బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి, బద్వేలు, గిద్దలూరు నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకులు సుధాకర్‌రెడ్డి, బంగారు శీనయ్య, వక్ఫ్‌బోర్డు చైర్మన్ దస్తగిరి, ఆయా కార్పొరేషన్ల డైరెక్టర్లు సుందర్ రామిరెడ్డి, అల్లాబకష్, కేశవరెడ్డి, డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు రామసుబ్బారెడ్డి, పోలిరెడ్డి, రామకృష్ణారెడ్డి, డీఎల్‌డీఏ చైర్మన్ మాధవరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్లు గోపాలస్వామి, సాయికృష్ణ, ఆయా మండలాల జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, వార్డు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు

ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి కడిగిన ముత్యం



మాట్లాడుతున్న రెడ్యం వెంకటసుబ్బారెడ్డి

మైదుకూరు : మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య విషయంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిపై పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, వివేకా కుమార్తె సునీత చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మరని వైఎస్సార్‌సీపీ నాయకుడు, ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి అన్నారు. శనివారం ఆయన మైదుకూరులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డిపై షర్మిల, సునీత ఎన్ని నిందలు మోపినా.. ఆయన కడిగిన ముత్యమని కొనియాడారు. టీడీపీ, జనసేన, బీజేపీతో వీరిద్దరూ కుమ్మక్కై లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని వైఎస్ అవినాష్‌రెడ్డిని ఓడించాలనుకోవడం సరికాదన్నారు. వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కేపీ లింగన్న, మాజీ సర్పంచ్ చొక్కం రమేష్, నాయకులు మల్లె ఓబయ్య యాదవ్, మూలె భరత్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

షర్మిలకు ప్రజలే బుద్ధి చెబుతారు

అట్లూరు: సొంత కుటుంబంపై షర్మిల, సునీత విమర్శలు చేయడం సరికాదని జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ రొండా మాధవరెడ్డి సూచించారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీమంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిపై అక్కా చెల్లెళ్లు విమర్శలు చేయడం వారి రాజకీయ దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా శ్రమిస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డికి కడప జిల్లా ప్రజానీకంలో ఎనలేని అభిమానం ఉందన్నారు.

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

బద్వేలు అర్బన్ : ఎండల తీవ్రత నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వ్యాపారస్తులు చలివేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావడం అభినందనీయమని ప్రముఖ కాంట్రాక్టర్ కరెంటు నరసారెడ్డి పేర్కొన్నారు. స్థానిక సిద్ధవటం రోడ్డులోని ఎన్‌జీవో కాలనీలో రెడ్డిసేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల నిమిత్తం పట్టణానికి వచ్చే గ్రామీణ ప్రాంత ప్రజలకు, పేదలకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.

సంక్షేమం, అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి


ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

దువ్వూరు: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని ఇడమడక గ్రామంలో శనివారం ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు ఇంటింటికి వివిధ సంక్షేమ పథకాలను ద్వారా పొందిన లబ్ధిని ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థి శెట్టిపల్లె రఘురామిరెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేశామని తెలిపారు. విద్య, వైద్య రంగాలతో పాటు మహిళా సంక్షేమానికి కృషి చేసిన ఏకైక ముఖ్యమంత్రి సీఎం జగన్ అని కొనియాడారు. సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించామని, గ్రామాల్లోని గ్రామ సచివాలయాలు, ఆర్‌బీకేలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేసి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించామన్నారు. ఇడమడక సచివాలయం పరిధిలోనే ఐదేళ్లలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.23.84 కోట్ల లబ్ధి చేకూరిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు వైఎస్సార్‌సీపీకి బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. టీడీపీ నాయకులు మోసపూరిత హామీలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి కానాల చైర్మన్ ఓబుళరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిరాకి బాషా, నాయకులు బొంతపల్లె వెంకటసుబ్బారెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, నారుపల్లె అంకిరెడ్డి, వీవీ స్వామి, సానేపల్లి కిరణ్‌రెడ్డి, ఇరగంరెడ్డి పద్మనాభం రెడ్డి, కోగటం వీరారెడ్డి, జేష్టాది రవికుమార్, సర్పంచ్‌లు మాబు షరీఫ్, సుబ్బారెడ్డి, చెంద్రాయుడు, స్థానిక నేతలు నగరి శ్రీకాంత్, గుర్రాల రామమునిరెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు మదిరేపల్లెలో ఎన్నికల ప్రచారం

మండలంలోని మదిరేపల్లె గ్రామంలో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి ఆదివారం ఉదయం 6 గంటలకు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి తెలిపారు. మండల ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

జగనన్నను ఆశీర్వదించండి

బ్రహ్మంగారిమఠం: సంక్షేమ సారథి జగనన్నను మళ్లీ ఆశీర్వదించాలని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి తనయుడు బి.మఠం మండల ఎన్నికల ఇన్‌చార్జి ఎస్.అశోక్‌రెడ్డి (బాబ్జీ) ఓటర్లను కోరారు. శనివారం సాయంత్రం మండలంలోని ముడుమాల పంచాయతీ వెంకటాపురం, సిద్దయ్యమఠం, బీసీకాలనీ, ముడుమాల, ఎస్సీకాలనీలో జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి, ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మేకల రత్నకుమార్‌యాదవ్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం బాబ్జీ మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి రఘురామిరెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ముడుమాల పంచాయతీ నాయకులు శీలం రామగురివిరెడ్డి, పెద్దిరెడ్డి, ముడుమాల నరసింహులు, నాయకులు సుబ్బారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, రాము, దుగ్గిరెడ్డి. జోగయ్య. అలీవర్, వెంకటాపురం సిద్దారెడ్డి పాల్గొన్నారు.

నివాళి

మండలంలోని మల్లేపల్లె పంచాయతీ పరిధిలోని చెంచయ్యగారిపల్లెకు చెందిన పొంగూరు సుబ్బయ్య (65) పింఛన్‌కు వెళ్లి వడదెబ్బతో శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి శనివారం చెంచయ్యగారిపల్లెకు వెళ్లి సుబ్బయ్య మృతదేహానికి నివాళి అర్పించి.. కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇంటివద్దకే అందజేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటర్ వ్యవస్థను ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రతిపక్షాలు వృద్ధులకు పింఛన్ పంపిణీ చేయకూడదని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశాయని మండిపడ్డారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మేకల రత్నకుమార్‌యాదవ్, సింగిల్ విండో అధ్యక్షుడు సుబ్బారెడ్డి, ఉప సర్పంచ్ కొండారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

భవిష్యత్‌కు బాటలు వేసే నాయకుడిని ఎన్నుకోండి

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి


ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు క్రైం: ధర్మం వైపు నిలబడి ప్రజల భవిష్యత్‌కు బాటలు వేసే నాయకుడిని ఎన్నుకోవాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి సూచించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజల్లో రాజకీయాలపై అవగాహన, చైతన్యం పెరిగిందని ఎమ్మెల్యే చెప్పారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కేవలం ఎన్నికల సమయంలోనే ఇళ్ల వద్దకు వెళ్లి ఓట్ల కోసం దండాలు పెట్టే నాయకులను నమ్మవద్దని తెలిపారు. వైఎస్సార్‌సీపీ జెండా ద్వారా ప్రజలకు మేలు జరిగి ఉంటేనే ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు ఓటు వేయాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ముందు జరిగిన అభివృద్ధి, ఆయన సీఎం అయ్యాక చేసిన అభివృద్ధిని బేరీజు వేసుకోవాలని సూచించారు. ఏ గ్రామంలో చూసినా గతంలో పాఠశాలలు పశువుల పాకను తలపించేలా ఉండేవన్నారు. బాలికలు కాలకృత్యాలు తీర్చుకోవడానికి సరైన వసతులు లేవని చెప్పారు. అయితే ఇప్పుడు ఏ గ్రామానికి వెళ్లినా ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ కంటే అద్భుతంగా ఉన్నాయని తెలిపారు. పాఠశాలల రూపు రేఖలను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పూర్తిగా మార్చేశారని కొనియాడారు. ఇంగ్లిష్ మీడియాన్ని ప్రవేశపెట్టి విద్యా ప్రమాణాలను పెంచేశారని తెలిపారు. అక్షరాశ్యతను పెంచేందుకు అమ్మ ఒడి పథకాన్ని తీసుకొని వచ్చినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అక్షరాశ్యతా శాతం పెరిగిందన్నారు. వైద్యా ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు. ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా ఏటా రూ. 25 లక్షలు విలువైన కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తోందని గుర్తుచేశారు. అభివృద్ధి, ప్రజల సంక్షేమం ఆలోచించే వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని రాచమల్లు శివప్రసాదరెడ్డి అభ్యర్థించారు.

భారీ మెజార్టీ సాధించాలి

రానున్న ఎన్నికల్లో కొత్తపల్లె మేజర్ పంచాయతీలో భారీ మెజారిటీ సాధించాలని రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. వచ్చే నెల 13న జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో కొత్తపల్లె పంచాయతీ నాయకులు, కార్యకర్తలతో శనివారం ఖాదర్‌బాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తపల్లె పంచాయతీకి సంబంధించి ఈ నెల 12న కానపల్లె నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నట్లు తెలిపారు. మల్లేల మురళీధర్‌రెడ్డి, రాచమల్లు కిరణ్‌రెడ్డితో పాటు తాను కూడా ప్రచారంలో పాల్గొంటానని తెలిపారు.

ఎమ్మెల్యే సోదరుడు రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గానికి సంబంధించి కొత్తపల్లె పంచాయతీపైనే అందరి దృష్టి ఉందన్నారు. ఇక్కడ అత్యధిక మెజారిటీ సాధించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా అందించాలన్నారు. మల్లేల మురళీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఉదయం ప్రచారం ముగిసిన తర్వాత ఖాదర్‌బాద్‌లోని పార్టీ కార్యాలయంలో ప్రతి రోజు సాయంత్రం అందుబాటులో ఉంటానన్నారు. కార్యకర్తలు, నాయకులు తమ సలహాలు, సూచనలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సానబోయిన శేఖర్‌యాదవ్, పార్టీ నాయకులు కల్లూరు నాగేంద్రారెడ్డి, పోరెడ్డి నరసింహారెడ్డి, విష్ణు, లక్ష్మీనారాయణరెడ్డి పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమ పథకాలు

ప్రొద్దుటూరు: అర్హులైన ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందించారని, మళ్లీ ఆయన వస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. మండలంలోని గోపవరం పంచాయతీ హౌసింగ్ బోర్డు, ఆచార్లకాలనీలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి, రాచమల్లు రాఘవేంద్రారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ నాయకులు వలంటీర్లపై కక్ష పెట్టుకుని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో వారిని పింఛన్ల పంపిణీకి దూరం పెట్టిందన్నారు. పింఛన్లు తీసుకునేందుకు అవ్వాతాతలు, దివ్యాంగులు, వితంతువులు సచివాలయాల వద్దకు మండుటెండలో వెళ్లి తీసుకుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇది చంద్రబాబునాయుడు పన్నిన దుష్టపన్నాగమని మండిపడ్డారు. అమ్మ ఒడి, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, విద్యాదీవెన, వసతి దీవెన వంటి పథకాల ద్వారా మహిళల ఖాతాలకు నేరుగా డబ్బు జమ చేస్తున్నట్లు వివరించారు. మేలు చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించాలని కోరారు. 3వ వార్డు ఇన్‌చార్జి శివారెడ్డి, వార్డు మెంబర్లు ఎం.గౌస్, కె.రఘునాథరెడ్డి, సంజయ్, మధు, సిద్ధయ్య, వెంకట్, ఆదిరెడ్డి, నాయకులు బి.శివారెడ్డి, కె.రమణాచారి, బి.బాషా, కె.విశ్వరూప ఆచారి, వెంకటరమణ ఆచారి, సాయినాథ్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, నరసింహా ఆచారి, జేసీఎస్ మండల కన్వీనర్ ఓబయ్య యాదవ్, సర్పంచ్ గద్ద మోషె, మాజీ సర్పంచ్ దేవీప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కొండయ్య, ఎంపీడీసీలు బూసం రవి, మహేష్, దస్తగిరిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బీరం రాఘవేంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ అదనపు కార్యదర్శి నరసింహారెడ్డి, వేమారెడ్డి, గంజికుంట శివారెడ్డి, వెంకటరాముడు, మాజీ వార్డు మెంబర్ మేరి, శ్రీకాంత్‌రెడ్డి,ఖాదర్‌బాషా శ్రీరాములుపాల్గొన్నారు.

పెయిడ్ ఆర్టిస్టులతో ఆర్భాటం

ప్రొద్దుటూరు క్రైం: టీడీపీ నాయకుడు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి పెయిడ్ ఆర్టిస్టులతో ఆర్భాటం చేస్తున్నారని ఎంపీపీ శేఖర్‌యాదవ్ విమర్శించారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సోములవారిపల్లెలో టీడీపీలో చేరిన వారిలో ఒక్కరు కూడా వైఎస్సార్‌సీపీ కార్యకర్త లేరన్నారు. రూ.200 కూలీ ఇచ్చి ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చారని తెలిపారు. శివచంద్రారెడ్డి ఎక్కడ ఉంటే అక్కడ పెయిడ్ ఆర్టిస్టులు ఉంటారని ప్రజలు నవ్వుకుంటున్నారని శేఖర్‌యాదవ్ పేర్కొన్నారు.

వలంటీర్ల రాజీనామా

రాజుపాళెం : మండలంలోని కొర్రపాడు గ్రామ సచివాలయ పరిధిలో పనిచేస్తున్న 14 మంది వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాలను పంచాయితీ కార్యదర్శి బాబుకు అందజేశారు. ఈ సందర్భంగా వలంటీర్లు కిరణ్, తిరుమలరెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, ఎంపీ వైస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని చెప్పారు.

ఆరోగ్య సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోండి


కంటి వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డా.మల్లేష్

చాపాడు: ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ మల్లేష్ సూచించారు. మండలంలోని పెద్దగురువళూరులోని విలేజ్ హెల్త్ క్లీనిక్ వద్ద శనివారం ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరాన్ని పరిశీలించిన డిప్యూటీ డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ ప్రజలకు అన్ని రకాలైన నాణ్యమైన వైద్యం అందించేందుకు ప్రత్యేక వైద్య నిపుణులతో వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశామని తెలిపారు. మెరుగైన వైద్యం అందించేందుకు కార్పొరేట్ ఆసుపత్రులకు రెఫర్ చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు కావ్య మాధురి, ఓబులేసు, ఆప్తాలమిక్ అసిస్టెంట్ తేజ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదానంతో మరొకరికి ప్రాణదానం

ప్రొద్దుటూరు క్రైం : రక్తదానం చేయడం అంటే ఓ మనిషికి ప్రాణదానం చేయడమే డాక్టర్ నాగదస్తగిరి రెడ్డి పేర్కొన్నారు. స్థానిక జిల్లా ఆస్పత్రి బ్లడ్‌బ్యాంక్‌లో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగదస్తగిరిరెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయడంలో చాలా మందికి అపోహలు ఉన్నాయని, ఎలాంటి అపోహలు, భయానికి లోనుకాకుండా రక్తదానం చేయాలని సూచించారు. రక్తదానం చేయడంపై మరింత అవగాహన పెరగాలని అన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ ఆనంద్‌బాబు, వైద్యులు శిరీషా, మీనాకుమారి, ఐఎంఏ ప్రెసిడెంట్ మహేష్, రాఘవేంద్ర, ధరణీధర్‌రెడ్డి, ప్రదీప్, అనిత, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

సాంకేతికత ద్వారా వృత్తి నైపుణ్యం పెంపు


మాట్లాడుతున్న వైవీయూ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్

ప్రొద్దుటూరు కల్చరల్ : సాంకేతికత పరిజ్ఞానం ద్వారా వృతి నైపుణ్యత పెరుగుతుందని యోగివేమన యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ అన్నారు. విద్యార్థులు యూనివర్సిటీకి మంచి గుర్తింపు తేవాలని ఆకాంక్షించారు. స్థానిక వైఎస్సార్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం కళాశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ మాట్లాడుతూ సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. క్రమశిక్షణతో నడుచుకుంటూ విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకుని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ ఆచార్య సి.నాగరాజు విద్యాసంవత్సరంలో కళాశాల ప్రగతి, విద్యార్థుల పురోగతిని, పరిశోధక అంశాల గురించి వివరించారు. కళాశాల డీన్ ఆచార్య కేవీ రమణయ్య మాట్లాడుతూ విద్యార్థులకు మంచి విద్యను అందించేందుకు శ్రమిస్తున్నామని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఐటీ – ఓపీజేయూల మధ్య ఎంఓయూ


ఎంఓయూ కుదుర్చుకుంటున్న డాక్టర్ పాటిదార్, డాక్టర్ పాండురంగన్

ప్రొద్దుటూరు కల్చరల్ : మండలంలోని సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కాలేజీ, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో రాయఘర్ ఓపీ జిందాల్ యూనివర్సిటీ మధ్య ఎంఓయూ జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ పాండురంగన్ రవి తెలిపారు. శనివారం యూనివర్సిటీలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్‌పీ పాటిదార్ చేతుల మీదుగా కళాశాల కరస్పాండెంట్ బసిరెడ్డి వీరకల్యాణ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ పాండురంగన్ రవి ఎంఓయూ పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ ఎంఓయూ ద్వారా ఇంటర్న్‌షిప్‌లు, ప్లేస్‌మెంట్‌లు, మౌలిక సదుపాయాలు, అభివృద్ధి, పరిశోధనా, విద్యాకార్యక్రమాలు, నిపుణుల పరిశోధనకుల మార్పిడిపై దృష్టి కేంద్రీకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఓపీజేయూ రిజిస్ట్రార్ అనురాగ్ విజయ వర్గీయ, ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.దాస్, డాక్టర్ సిద్ధార్థ్, ఓపీజేయూ అకాడమి డీన్ , డైరెక్టర్ ఎస్.చక్రవర్తి, ప్రొఫెసర్లు డాక్టర్ జి.మధుసూదన్‌రావు, డాక్టర్ రాజేష్ నాయక్, డాక్టర్ అంకిరెడ్డి నరేంద్ర పాల్గొన్నారు. ఈ ఎంఓయూపై కళాశాల చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటతేశ్వరరెడ్డి, హెచ్ఓడీలు హర్షం వ్యక్తం చేశారు.

అన్నివర్గాల అభివృద్ధే జగనన్న లక్ష్యం

ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి


ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

గోపవరం: పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని రాచాయపేట, ఎస్సీకాలనీలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడపగడపకూ వెళ్లి నాలుగున్నర ఏళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ధి వివరాలు తెలుసుకున్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధ, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేయడంతో మండల కేంద్రాలకు వెళ్లే అవసరం లేకుండా సచివాలయంలోనే సమస్యలు పరిష్కారమవుతున్నాయని తెలిపారు. మంచి పరిపాలన అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించి ఆ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ వెంకటసుబ్బారెడ్డి, సర్పంచ్ నాగేంద్ర, జేసీఎస్ కన్వీనర్ పుల్లయ్య, పార్టీ నాయకులు సాంబశివారెడ్డి, హరికృష్ణారెడ్డి, రవిచంద్రారెడ్డి, శ్రీనాథరెడ్డి, కె.రమణారెడ్డి, సుందర్‌రామిరెడ్డి, తిరుపాలు, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమం జగనన్నతోనే సాధ్యం

బద్వేలు అర్బన్: అన్ని వర్గాల ప్రజల సంక్షేమం జగనన్నతోనే సాధ్యమని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులోని మడకలవారిపల్లెలో ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు వివరిస్తూ ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ప్రభుత్వ పథకాలు అందాలంటే జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, నేడు జగనన్న ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతిఒక్కరికి వలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే పథకాలు అందుతున్నాయని తెలిపారు. విద్య, వైద్య రంగాలతో పాటు మహిళా సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని, ఇందులో భాగంగానే ప్రతి పథకంలో వారిని భాగస్వాములు చేస్తున్నారని పేర్కొన్నారు. అధికారంలోకి రావాలని మోసపూరిత హామీలతో ప్రజలను మరోసారి మోసం చేసేందుకు టీడీపీ నాయకులు ప్రజల ముందుకు వస్తున్నారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, కుడా చైర్మన్ గురుమోహన్, సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్ సుందర్‌రామిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ నాగసుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శులు యద్దారెడ్డి, పోలిరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ సాయిక్రిష్ణ, కౌన్సిలర్లు నాగేశ్వర్‌రావు, చెన్నయ్య, రెడ్డెయ్య, రామిరెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎస్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.